హోటలు భో



శంకరానికి నాగమ్మ పెటిన మంత్రం ఏమిటి? మళ్లీ అతను తేరుకున్నాడా?

హోటల్లో తలవంచుకొని భోంచేస్తున్న శంకరానికి తలెత్తగానే ఎదురుగుండా నరసింహారావుగారు కన్పించారు

“ఏమోయ్ ! శంకరం, హోటల్లో భోం చేస్తున్నావు ? మీవాళ్ళు వూరెళ్లారేమిటి ?” అని నరసింహారావుగారు అడిగారు

“అబ్బే ! లేదండీ మాఆవిడకు వంట్లో బాగు లేదు నాకు వండుకోడానికి తీరుబడి లేదు. అందుకని ”

“పోనీ మీ అత్తగా రున్నారుకదా, ఆవిడేమీ చెయ్యదూ ?”

“ఆవిడకు వంటరాదండి ”

“అదేమిటోయ్ ? బొత్తిగా అలా అనేస్తున్నావ్. ఇంత అన్నం ఉడకెయ్యలేదూ, ఆమాత్రం ?”

“ఆవిడకి కూడా, ఉద్యోగం ఉండడంవల్ల తీరుబడి ఉండదు” అన్నాడు శంకరం, తొందర తొందరగా భోంచేస్తూ

“బాగానే వుంది పాపం ! నువ్వు నానా ఇబ్బందీ పడవలసి వస్తోందన్నమాట అయినా ఈ రెండేళ్లలో చాలా చిక్కిపోయావుసుమా !” అని నరసింహారావుగారు సానుభూతి చూపించారు భోంచేసి చెయ్యి కడుక్కుంటున్న శంకరంమీద

సర్వర్ తెచ్చియిచ్చిన కారియర్ పట్టుకొని శంకరం నరసింహారావుగారితో, “వెళ్లి వస్తా” నని చెప్పి హోటల్ బయటికి వచ్చాడు మొహం మీదకి పడుతున్న చింపిరిజుట్టూ, మాసిపోయిన బట్టలూ, పాత చెప్పులూ, మొహంలో పరధ్యానం, చిరాకూ, నిస్పృహా తాండవిస్తున్న శంకరాన్ని చూసి, రెండేళ్ల క్రిందట అతన్ని చూసిన వాళ్లెవరూ కూడా ఇతనే ఆ శంకరం అంటే నమ్మలేరు

శంకరం గబగబ నడిచి అరమైలు దూరంలో ఉన్న ఒక చిన్న పెంకుటింట్లోకి వెళ్లాడు. ఆయింట్లో మంచంమీద ఒక పద్దెనిమిదేళ్ల యువతి పడుకొనివుంది ఆమె శంకరం భార్య సరళ ఆమెది ఆకర్షణీయమైన ముఖమే ఆమెకు వంట్లో నీరసం తప్ప మరో జబ్బేమీ లేదు ఆమె శంకరాన్ని చూసి, బద్ధకంగా వళ్లు విరుచుకుంటూ లేచి మంచంమీద కూర్చుంది

“సరళా ! ఇదిగో కారియర్ తెచ్చాను నేను ఆఫీసుకు వెళ్తున్నాను” అన్నాడు కారియర్ గదిలో పెట్టి, బైటకు వెళ్లిపోతూ శంకరం

అతను వెళ్లిన తరువాత సరళ “అమ్మా!” అని, పక్కింట్లో భాతాఖానీ చేస్తున్న తల్లిని పిల్చింది. పండిపోయిన జుట్టూ, ఒగ్గని ఖాదా

శ్రీ [illegible]

రంగధామ్

లావుపాటి శరీరంతో ఒక ఏళ్ళ ఆవిడ, ంకరం వచ్చాడటే ?' అనుకుంటూ గదిలోకి ంది

ఆ ! వచ్చి, కారియర్ ఇక్కడ పెట్టేసి వెళ్ళి రూరు అంది సరళ కారియర్ మూత గిన్నె లోకొక్కటే క్రిందకు పెడుతూ కూతుళ్ళిద్దరూ కంచాలు పెట్టుకొని యర్‌లోని అన్నం పెట్టుకొని భోంచేశారు మాత్రం శంకరం తనతో చెప్పకుండా ఒకు వెళ్ళిపోయాడని విసుక్కుంది

నా తమలపాకులయిపోయి నేను నానా ంటి పడుతున్నానుకదా సాయంకాలం ఆఫీసు ి వచ్చేటప్పుడు తెమ్మని చెబదామనుకున్నాను ో చెప్పకుండానే వెళ్ళిపోయాడు మనిషి కెన్ని ంలు చెప్పినా బుద్ధిలేదు అంది కోపంగా

సాయంకాలం రాగానే పంపిస్తే సరి అంది ారు

ఈసారి వందో రెండువందలో తెచ్చి య్యమను రోజా అర్ధణాని కానీని కొను డం భాగులేదు

ఆయన దగ్గర ఎక్కువ డబ్బు ఉన్నట్టు అని నసిగింది సరళ సరళకు తల్లిదగ్గర ఆమెదగ్గర ఏ మాటన్నా తప్పే

ఎం ? ఎంచేశాడే జీతమంతా ? సాయం ం రానీ అడుగుతాను నాదగ్గర ఇలాంటి లు పనికిరావు అత్తగారికి తమలపాకులకైనా వ్వలేని అసమర్థుడు అసలు పెళ్ళెందుకు ాసోవాలి ? అని కోపంతో రెచ్చిపోయింది మ్మగారు.

సరళేమీ జవాబు చెప్పలేదు శంకరం తెచ్చిన ట అయిదు రూపాయలూ తామిద్దరూ తమ వి చే వాడారు హోటలుకీ పాలవాడికీ టన్నె మొదలైన ఖర్చులన్నీ పోగా మిగిలిన రూపాయలూ తన చేతిమీదుగానే ఎవివరాకీ తి లకీ న్నికి ఖర్చయ్యి మహా ఉంటే పావ యో అయిదణాలో చిల్లర ఉంటుంది తల్లి ం ఆవిడ పెట్లో భద్రంగా ఉంది అందు ంచి ఒక కానీ బయటికి తియ్యదు

శంకరం తన స్వంత ఖర్చు కోసమని ఒక నా పావలా అయినా ఉంచుకోడు అయినా కా అతనేదో దుబారా చేసేసి తమని నిర్ల ్యంగా చూస్తున్నాడని సరళ తల్లి నాగమ్మగారి ్రాయం సరళకి శంకరం తన శాయ ్తలా కష్టపడి భార్యని అత్తగారినీ సుఖపెట్టా ి చూస్తున్నాడని తెలుసు కాని తన తల్లి భావమే అంత ఆవిడను ఎవరూ తక్కువగా ాడకూడదు. ఎంతసేపూ ఆవిడకు కావలసిన

తారాకిళ్ళీ సామానూ, హోటళ్ళించి టిఫిన్లూ తెచ్చి పడేస్తుంటే శంకరం మంచివాడు లేకపోతే శంకరం వట్టి అసమర్థుడు, తెలివితక్కువవాడు, పోగరుబోతు అని అతన్ని నానామాటలూ అంటుంది

భోజనాలయ్యాక కంచాలూ అవీ అలాగే ఉంచేసి సరళ పక్కమీద పడుకొని డిటెక్టివ్ నవల చదువుకోసాగింది నాగమ్మగారు స్కూలు కెళ్ళిపోయింది

నాగమ్మ ఆవూళ్ళో ఎలిమెంటరీ స్కూల్లో హెడ్‌మిస్ట్రెస్‌గా పనిచేస్తున్న, నలభై అయిదేళ్ళ భర్తృవిసర్జిత బహుశా అలా అనడంకన్నా మొగుణ్ణొదిలిన ఆమె అంటే సరిపోతుంది ఆమె భర్తతో కాపరం చేసిన రోజుల్లోనే సరళ పుట్టినట్టు లెక్క. సరళ పుట్టిన తరువాత మొగుడిమీద కోపం వచ్చి, ఆవిడ అప్పటికే స్కూలు ఫైనలు దాకా చదివివుండడంవల్ల, ట్రైనింగుకు వెళ్ళి టీచరుద్యోగం సంపాదించింది అప్పటి నుంచి, ఒకత్తే కాపురం ఉంటూ, సరళను పద్దెనిమిదేళ్ళు వచ్చేదాకా పెంచింది ఆవిడ వూరుకున్నా, లోకం వూరుకోకపోవడంవల్ల, సరళ పెళ్ళి గురించి తలపెట్టక తప్పలేదు అప్పటికి సరళ స్కూలు ఫైనలు తప్పి ఇంట్లో కూచుంది తనలాగే కూతుర్ని కూడా ట్రైనింగుకు పంపించి టీచరుద్యోగం చేయిద్దా మనుకొంది గాని, ఆమె ఉద్దేశం కొనసాగలేదు

సరళతోపాటు చదువుకొన్నప్పుడు ఏర్పడిన స్నేహంవల్ల నిర్మల అనే అమ్మాయి తరచూ సరళింటికి వస్తూవుండేది నిర్మల యింటికి సరళ కూడా తరుచు వెళ్తూండేది నిర్మలకు ఇద్దరన్నలున్నారు పెద్దన్నయ్య పేరు శంకరం రెండోవాడు రామం వాళ్ళ తండ్రి కృష్ణమూర్తిగారని, ప్లీడరు గుమాస్తా చేస్తున్నాడు. నిర్మలా సరళా స్కూలు మానేసినా ఒకరింటి కొకరు తరచూ వస్తూండేవారు

శంకరం బి. ఏ చదువుతున్న రోజు లవి సరళను చూసిన దగ్గర్నుంచీ అత నామెచే ఆకర్షించబడ్డాడు సరళ తమ యింటికి వచ్చినప్పుడల్లా నిర్మలతో మాట్లాడుతున్నట్టు, కల్పించుకొని తనూ వాళ్ళ సంభాషణలో చొరబడేవాడు సరళకి కూడా శంకరంతో మాట్లాడాలంటే చాలా సరదాగా ఉండేది

కృష్ణమూర్తిగారి భార్య చనిపోయి పదేళ్ళయింది అప్పటికి నిర్మల ఆరేళ్ళపిల్ల అప్పటి నుంచీ శంకరం, రామం, నిర్మలా, ఆయనా ఇంట్లో పనులు చేసుకుంటూ గడుపుకొచ్చారు నిర్మలకు పదిహేనవ సంవత్సరం రాగానే ఆమెకు పెళ్ళి చేశారు అప్పటికి శంకరం ఇరవైయ్యేళ్ళవాడు అతనికి పెళ్ళిచేస్తే, ఇంట్లో కోడలు మెసులుతూ సంసారాన్ని నిర్వహిస్తుందని కృష్ణమూర్తిగారు అభిప్రాయపడ్డారు నిర్మల ఎలాగైనా కొద్ది నెలలలో అత్తవారింటికి వెళ్ళిపోతుంది అప్పుడింట్లో బొత్తిగా ఆడదక్షత ఉండదు అందుకని నిర్మల అత్తవారింటికి వెళ్ళే లోగానే శంకరానికి పెళ్ళి చెయ్యాలని కృష్ణమూర్తిగారు నిశ్చయించారు

హోటలు:భోజనం

శంకరం సరళల మధ్య సాన్నిహిత్యం క్రమంగా వృద్ధవుతోందని నిర్మల పసిగట్టింది ఒక్కరోజు సరళ, నిర్మల యింటికి గనక రాకపోతే శంకరం "చెల్లాయి! సరళ రాలేదేమే యివ్వాళ?" అని వందసారులు అడిగేవాడు సరళ కూడా నిర్మలతో మాట్లాడుతున్నంతసేపూ, శంకరం కోసమే ఎదురు చూసేది అతనిగురించే అనేక ప్రశ్నలు వేసేది పైగా ఇంట్లో అడదిక్కెవరూ, పెద్దవాళ్ళూ, చెప్పేవాళ్ళూ లేకపోవడంవల్ల, నిర్మలకు గాని, శంకరానికిగానీ వయస్సులో ఉన్నవాళ్ళు ఎలాటి హద్దుల్లో ప్రవర్తించాలో తెలియదు రామం స్కూల్ఫైనలు పాసయి యింటరులో చేరాడు. అతనిది చాలా ముభావంగా ఉండే స్వభావం పైగా ఇంట్లో ఎక్కువసేపు ఉండేవాడు కాదు.

సరళా, శంకరం, నిర్మలు ముగ్గురూ కలిసి సరదాగా కబుర్లు, కేళాకోళాలు, పాటలూ, అప్పుడప్పుడూ ఆటలూ, వీటితో కాలక్షేపం చేసేవారు ముగ్గురూ పేకాట తరుచూ ఆడేవారు. కృష్ణమూర్తిగారు ప్రొద్దున్న భోజనంచేసి వెళ్ళినాయన

ఒక సర్దార్ జీతో ఆయన ప్రియురాలు: భగవంతుడు అందం పంచిపెట్టేటప్పుడు మీరా రెక్కడికి వెళ్లారు?

సర్దార్ జీ: యుద్ధానికి.

రాత్రి ఎనిమిది గంటలకు తిరిగి వచ్చేవారు, గాబట్టి ఆయనకు ఈ విషయాలేమీ తెలియవు. సరళతో సరదాగా గడపడం కోసం శంకరం అప్పుడప్పుడు కాలేజీ కూడా ఎగ్గొట్టేవాడు సరళ చేతిలోని పత్రిక శంకరం లాక్కోడం, శంకరం చేతిలోని పుస్తకం సరళ లాక్కోడం, ఒకరి భుజా లొకరు రాసుకుంటూ తిరగడం, అవసరం లేకపోయినా ఒకరి చెయ్యి ఒకరు పట్టుకోడం—ఈవిధంగా వారి ప్రేమ కావ్యంలో ప్రథమాధ్యాయం ప్రారంభమైంది

నిర్మల కాస్త కనుపాటయితే సరళను ఏదో నెపంతో తాకుతుండేవాడు. ఒకనాడు మధ్యాహ్నం నిర్మల వంటింట్లో కాఫీ పెడుతోంది. సరళ వచ్చి, శంకరాన్ని ఒక రూపాయుంటే ఒడులిమ్మంది. శంకరం పెట్లోంచి రూపాయి తీసి సరళ చేతిలో పెట్టాడు. అలా పెడ్తున్నప్పుడు సరళ చెయ్యి అతనికి తగిలింది వెంటనే అతనికి ఉద్రేకం హెచ్చిపోయి, సరళను దగ్గరికి తీసుకొని ముద్దు పెట్టుకున్నాడు సరళ అతన్ని విదిలించుకోలేదు ఆ సమయానికి అక్కడికి వచ్చి వీళ్ళిద్దర్నీ చూసిన నిర్మల కంగారుపడి ఏం చెయ్యాలో తోచక "సరళా" అని పిల్చింది. సరళా శంకరంలు ఇద్దరూ కంగారుపడి విడిపోయారు

ఆనాటినుంచి సరళా, శంకరంలు మరీ చనువుగా తిరగడం మొదలెట్టారు నిర్మలకు ఏం చెయ్యాలో తోచలేదు తనకన్నా పెద్దవాడైన శంకరాన్ని తనేమనగలదు కాని తండ్రికీ విషయం ఎంతమాత్రం యిష్టం ఉండదని ఆమె అంతరాత్మ చెబుతోంది ఇలా జరిగిన కొద్ది రోజులకే నిర్మలకు వివాహమైంది ఆ హడావిడివల్ల శంకరం, సరళలు కలుసుకొనడానికి వీలుపడలేదు ఒక నెల రోజులపాటు ఇంట్లో ఎప్పుడూ బంధువులుండడంవల్ల, సరళ తమ ఇంటికి వచ్చినా, ఆమెతో ఎక్కువ చనువుగా తిరగడానికి శంకరానికి వీలు చిక్కలేదు లోలోపల ఆమె నెలాగైనా కలియాలని చాలా ఆతృత పడేవాడు పెళ్ళయిపోయి బంధువులంతా ఎప్పుడు వెళ్ళిపోతారా అని ఆతృతగా ఎదురుచూసేవాడు

వివాహమయినదగ్గర్నుంచీ నిర్మలలో కొంత మార్పొచ్చింది ఎవరూ చెప్పకుండానే ఆమెకు చాలా విషయాలు తెలిసాయి భార్యాభర్తల అనుబంధం ఎలాటిదో, లోకం ఎవర్నెలా చూస్తుందో, వయస్సు అనేది మానవుడికి ఎటువంటి పరీక్షో, ఆమెకు అర్థమవసాగింది మనిషిని ఒక్క తప్పటడుగు, శిఖరంమీద నుంచి అగాధంలోకి తోసెయ్యగలదని గ్రహించింది ముఖ్యంగా సరళా శంకరంల మధ్య రూపొందుతున్న అనురాగం, దాని పరిణామం, ఆమెకు బాగా అవగాహన అయింది. ఎలాగైనా అది తగ్గేటట్లయినా చూడాలి, లేదా యీ విషయం తండ్రి దృష్టిలోకి వచ్చేటట్లయినా ప్రయత్నం చెయ్యాలి, అని నిశ్చయించుకుంది. కొద్దికొద్దిగా చుట్టుపక్కల రేగుతున్న పుకార్లు, తమ పక్కింటి నరసింహంగారి భార్య సరళ గురించి అనే మాటలూ, ఆమె కర్థమవసాగాయి

మొదట సరళతో స్నేహాన్ని తగ్గించుకోడానికి ప్రయత్నించింది కాని సరళ తమ యింటికి రావడం మానలేదు నిర్మల వంతు శంకరమే ఎక్కువ ఆమెతో మాట్లాడసాగాడు వాళ్ళ యిద్దరిమధ్య గాఢానురాగం పెరిగిపోయిందనీ, వాళ్ళని విడదీయడం అసాధ్యమని గ్రహించింది నిర్మల అనేకసారులు శంకరం చేతుల్లో బంధింపబడిన సరళను చూసింది నిర్మల

కృష్ణమూర్తిగారి దూరపుబంధువు ఒకావిడ చాలా బీదస్థితిలోకి జారిపోయి, కొన్నాళ్ళు వీళ్ళింట్లో తలదాచుకోవడానికి వచ్చింది ఆమె విధవ ఏభైఏళ్ళుంటాయి కృష్ణమూర్తిగారికి బంధుప్రేమ హెచ్చు అందులో భార్య లేకపోవడంవల్ల ఆడదిక్కు లభిస్తే ఆయనకు మరీ సంతోషం ఆమె ఆయనకు వరుసకు అక్కగారవుతుంది ఆమె వచ్చిన దగ్గర్నుంచీ నిర్మల ఆందోళన కొంత తగ్గింది కాని శంకరం బాధ హెచ్చయింది

శంకరం, మునుపటిలా సరళా, తనూ చనువుగా ఉండడం కష్టమని తెలుసుకున్నాడు అయినా సరళ వచ్చినప్పుడు ఎలాగో ఒకలాగా కొద్దిసేపయినా చాటుగా ఆమెను స్పృశించడానికి ప్రయత్నించేవాడు చుట్టపావిడ ఆవిలిస్తే పేగులు లెక్క

పెత్తేపెత్తనం శంకరానికి, సరళకీ గల సాన్నిహిత్యం పసిగట్టేసింది నిర్మలద్వారా కొన్ని వివరాలు లాగింది సరళ తమ శాఖ కాదనీ, వాళ్లది సంప్రదాయకమైన కుటుంబం కాదనీ, ఆమె తల్లి నాగమ్మమీద పుకార్లు కొల్లలుగా వున్నాయనీ ఆమె వాకబుచేసి తెలుసుకొంది

కృష్ణమూర్తిగారు తీరికగా కూర్చొని మాట్లాడుతున్న సమయంలో, పిల్లలెవరూ దగ్గరలేని సమయం చూసుకొని, తను సేకరించిన భోగట్టా అంతా ఆయనతో ఏకరువుపెట్టి, ఎలాగైనా శంకరానికి వెంటనే పెళ్లి చేసెయ్యమని, అందుకు తగిన సంబంధం చూడమనీ చెప్పింది అనుభవజ్ఞుడు గాబట్టి పరిస్థితినంతా వెంటనే అర్థం చేసుకుని కృష్ణమూర్తిగారు వీలైనంత తొందరలో కొడుక్కు వివాహం చెయ్యడానికి నిశ్చయించుకొన్నాడు

సరళతో విచ్చలవిడిగా తిరగడానికి తమ యింట్లో ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయని తెలుసుకొని శంకరం సరళ యింటికే వెళ్లడం ప్రారంభించాడు వాళ్లిద్దరూ సరదాగా తిరగడం నాగమ్మగారు చూసి, చూడనట్టుగా వూరుకొంది

శంకరం తనకు వివాహసంబంధాలు వస్తున్నాయని చెప్పిన దగ్గర్నుంచీ, నాగమ్మ తన కూతురు పెళ్లిగురించి ఆలోచించసాగింది శంకరం సరళను వివాహమాడడానికి, అతనివాళ్లెవరూ ఒప్పుకోరు అయినా శంకరంలాంటివాడు తన కూతురికి దొరకడం చాలా కష్టం ఎలాగో వాళ్లిద్దరికీ ప్రేమ కుదిరింది అంత వ్యామోహంలో ఉన్నారుగాని, వాళ్లిద్దరి పెళ్లి మామూలుగా జరిగే విషయం కాదు అంతేకాక ఇంకా ఆలస్యంచేస్తే శంకరానికి పెళ్లి సంబంధం కుదిరిపోయి, అతన్ని మెడలు వంచి వాళ్ల వాళ్లంతా ఒప్పించచ్చు అందుకని ఆమె, శంకరాన్ని తమ యింటికి రావద్దని కట్టడి చేసింది సరళకు మాత్రం జరిపించవలసిన కార్యక్రమమంతా బోధపరచింది శంకరం, సరళలు ప్రత్యేకంగా కలుసుకోకపోయినా, ఇద్దరిమధ్య ప్రేమలేఖలు ఎడతెరపి లేకుండా నడుస్తూండేవి

కృష్ణమూర్తిగారికి మంచి ఆస్తి ఉంది పరపతి ఉంది గౌరవం ఉంది ప్రొద్దున్నే లేచి 'సుందరకాండ' పారాయణంచేసి, జపం చేసుకొని బయటికి వచ్చేవాడు చేసేది ప్లీడరు గుమాస్తా అయినా, కోర్టు వ్యవహారాల్లో ప్లీడరుకన్నా తెలివైన సలహా లివ్వగలడు ఆయన చాలా పరోపకార బుద్ధి గలవాడు అలాంటి వ్యక్తి కొడుక్కి తమ కూతుర్నివ్వడం మహద్భాగ్యంగా తలచి, అనేక మంది శంకరానికి పిల్లనిస్తామని వచ్చారు పిల్లల జాతకాల్ని పరిశీలించి, అందులో ఒక మంచి సంబంధం ఎంచి వారి పిల్లను చేసుకుంటామని వారికి కబురంపారు కృష్ణమూర్తిగారు

కాబోయే పెళ్లికూతురు ఫోటో తీసుకొని, సంబంధం గురించి మాట్లాడడానికి పెళ్లివారు ఒకనాటి సాయంకాలం కృష్ణమూర్తిగారింటికి వచ్చారు కృష్ణమూర్తిగారు ఫోటో చూసి సంతోషించారు శంకరానికి కూడా చూపించారు అతనూ నచ్చినట్లు తలూచాడు తక్కిన విషయాలు కూడా మాట్లాడుకున్నారు లాంఛనప్రాయంగా పెళ్లికూతుర్ని చూసుకోవడ మవగానే ముహూర్తం నిశ్చయించుకుందా మనుకున్నారు వచ్చిన పెద్దమనుష్యుల్ని సాగనంపడానికి కృష్ణమూర్తిగారు స్టేషనుకు వెళ్లారు శంకరం తన స్నేహితులెవరో వస్తారనీ, రాత్రి వాళ్లతో గడిపి తను తిరిగి వచ్చేటప్పటికి ఆలస్యం అవుతుందనీ, అందుకు తనకోస మెవరూ ఎదురుచూడవద్దనీ ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు కృష్ణమూర్తిగారు తిరిగి వచ్చి, కొంతసేపు శంకరం కోసం ఎదురుచూసి భోంచేసి పడుకున్నారు

శంకరం తెల్లవారురూఝామున ఇంటికి వచ్చి మెల్లిగా వెళ్లి తన మంచంమీద పడుకున్నాడు కృష్ణమూర్తిగారు ప్రొద్దున్నే లేచి జపం పూర్తయిన తరువాత తనపని చూసుకోవడానికి బయల్దేరి వెళ్లారు వీధిలోకి ఆయన్ని ప్రక్కయింటి నరసింహంగారు పిల్చారు

"కృష్ణమూర్తిగారూ ఇలా వచ్చి కూర్చోండి"

"ఏమిటండీ, విశేషం ? నరసింహమూర్తిగారూ !"

"మీకు మనస్సుకు కష్టం కలిగించే విషయం ఒకటి చెప్పవలసివచ్చి చెప్తున్నాను అన్యథా భావించవద్దు మీరూ, మేమూ ఇన్నాళ్లూ సోదరభావంతో మెలిగాం కాబట్టి చెప్పకతప్పదు"

ఒక పిల్లవాడు బడికి వెళుతూ స్నేహితునితో: ఈవేళ నేను నిద్రలేవగానే తలనొప్పి, జ్వరం, చెవిపోటూ, గొంతునొప్పి వచ్చాయిరా! కాని ఏం లాభం బడికి వెళ్లక తప్పలేదురా.

కృష్ణమూర్తిగారు తెల్లబోయారు "విషయమేమిటండీ ?"

"నిన్న రాత్రి మీ పెద్దబ్బాయి శంకరం వివాహం, సరళ అనే అమ్మాయితో ఈవూరి చివరనున్న సత్యన్నారాయణ కోవెలలో జరిగిపోయింది

కృష్ణమూర్తిగారు నిర్ఘాంతపోయి "ఆ ! మా శంకరం పెళ్లా ?" అన్నారు నరసింహంగారు అవునని తలూచారు తను ఆ సమయానికి అక్కడికి వెళ్లడం తటస్థించిందనీ, అందువల్ల తనకా విషయం తెలిసిందనీ చెప్పారు కృష్ణమూర్తిగారు వెంటనే ఇంటికొచ్చి కొడుకుని పిల్చారు అప్పుడే నిద్ర నుంచి లేచిన శంకరం, తండ్రి తనను అంత హఠాత్తుగా పిలవడంతో జరిగిన విషయం ఆయనకు తెలిసిఉంటుందని వూహించాడు ఎలాగా తను అన్నిటికీ తెగించాడు

"నిన్నరాత్రి నువ్వు ఎక్కడికెళ్లావ్ ?"

శంకరం జవాబు చెప్పలేదు

కృష్ణమూర్తిగారు కోపంతో వణికిపోతూ "మాట్లాడవేం ?" అన్నారు

అప్పటికీ శంకరం, వంచిన తల ఎత్తకుండా మవునంగా నిల్చున్నాడు

"నా కంట్లో కారం కొట్టి పెళ్లి చేసుకునే అవసరం ఏమొచ్చింది నీకు ? నీకోసం మంచి సంబంధాన్ని అవతల నిశ్చయం చేస్తూంటే, చెప్పనన్నా చెప్పకుండా ఎవత్తెనో నీ యిష్టమొచ్చినట్లు పెళ్లి చేసుకుంటావా ? వాళ్ల మంచి చెడ్డలు విచారించకుండా, ఆఖరికి నిన్ను కన్న తండ్రిని కూడా కాదని చేసుకుంటావా ?" అని కోపంతో, దుఃఖంతో మాట్లాడలేక వూరుకున్నారు నిర్మలా, రామం, చుట్టపావిడా ఆశ్చర్యంతో తండ్రి మాటలు వింటూ శంకరం మొహం చూస్తూ వూరుకున్నారు

కృష్ణమూర్తిగారు ఇంట్లో ఉండడాని కిష్టం లేక, కొడుకు చేసిన పని తల్చుకుంటూ, చికాకైన మనస్సుతో బయటికి వెళ్లిపోయారు మరో పావుగంటకి శంకరం పెట్టెలో తన బట్టలన్నీ సర్దుకుని, పెట్టె పట్టుకుని నిర్మలా, రామం "అన్నయ్యా!" అని పిలుస్తున్నా వినక బయటకు వెళ్లిపోయాడు

తల్లిని గోల్పోయిన బిడ్డలని అల్లారుముద్దుగా, ఏ లోపం రానీయకుండా, ఎన్నడు చెయ్యెత్తి దెబ్బయినా వెయ్యకుండా తన పిల్లల్ని కృష్ణమూర్తిగారు పెంచారు పెద్దకొడుకు బుద్ధిగా చదువుకొని వృద్ధిలోకి వస్తాడని, తన ముద్దూ ముచ్చటా తీర్చి, తను ఇంతకాలం వాళ్లకోసం పడిన శ్రమను మరిపిస్తాడని, శంకరంమీద ఆయన ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు తల్లీ, తండ్రీ తానే అయి, అన్నివిధాలా తల్లిలా పిల్లల్ని సాకి వాళ్ల సుఖానికి అంతరాయం రాకుండా తను అన్ని సుఖాల్నీ వదులుకున్న కృష్ణమూర్తిగారికి శంకరం చేసిన పని, గుండెల్లో కత్తిపోటులా తగిలింది. దాని పరిణామం, తల్చుకున్నకొద్దీ ఆయన్ను బాధపెట్టసాగింది అయినా ఇదంతా తన కర్మ అనుకున్నాడాయన

అసలీ వివాహం జరిపించడానికి నాగమ్మగారే కారణం శంకరానికి సరళమీద ఉన్న వ్యామోహాన్ని కనిపెట్టి, ఆమె సరళని శంకరంతో మెసలనివ్వడం, కొంతకాలం మానేసింది శంకరం సరళకోసం ఏపనైనా చెయ్యడానికి సిద్ధపడ్డాడని గ్రహించిన తరువాత, వెంటనే వివాహానికి అంగీకరిస్తేనే తన కూతురి మొహం చూడమని, లేకపోతే ఆమె జోలికి రావద్దనీ చెప్పింది ఆ సమయంలో శంకరం సరళకోసం ఉవ్విళ్లూరుతున్నాడు అందువల్ల వివాహానికి వెంటనే ఒప్పుకున్నాడు కోవెలలో రహస్యంగా సరళను వివాహం చేసుకున్నాడు మర్నాడు తన పెట్టె పట్టుకొని సరళ యింటికి వచ్చేశాడు

ఒక నెలరోజులు శంకరానికి సరళతో స్వర్గవిహారం చేస్తున్నట్టు గడిచింది ఆ తరువాత నాగమ్మగారు అతన్నేదైనా ఉద్యోగం చూడమని చెప్పింది ఆమె ఆశించిన ఫలితం, ఈ వివాహంవల్ల రాకపోయేటప్పటికి ఆమె దృష్టిలో శంకరం విలువ తగ్గసాగింది ఎలాగో వివాహం జరిగిపోతే కొడుకు యందుండే వాత్సల్యంకొద్దీ కృష్ణమూర్తిగారు అతన్ని క్షమించి, కోడల్ని తమ యింటికి పిలి

శించుకుంటారని నాగమ్మ ఉద్దేశం అలాటిదేమీ జరిగే సూచనలు లేకపోగా, శంకరం తను యింట్లోనే తిష్టవేసి, తన సంపాదనను ఖర్చు పెట్టించడం ఆవిడకి చాలా కష్టమనిపించింది

శంకరం బి ఏ చదువుకు స్వస్తి చెప్పాడు ఉద్యోగం కోసం రెండు నెలలు తిరగ్గా ఒక కంపెనీలో గుమాస్తాగా దొరికింది అతను కూడా మొదట్లో, తండ్రి తనకోసం కబురు పంపుతాడేమో ననుకున్నాడు గాని, ఇంటివద్ద తన సంగతే ఎవరితోటీ తండ్రి ఎత్తటంలేదనీ, తననూ పూర్తిగా మర్చిపోయినట్లుంటున్నాడనీ తెలిసి ఆ ఆశ వదులుకున్నాడు తనంత తను వెళ్లి తండ్రిని క్షమాపణ అడగదల్చుకోలేదు పైగా నాగమ్మగారి కెలా ఉన్నా, సరళకు అత్తవారింటికి వెళ్లడం ఏమాత్రం ఇష్టంలేదు తన తల్లిదగ్గర తనుండడం, తనభర్త తన చెప్పుచేతల్లో ఉండడమే సరళ కిష్టం

సరళ యిష్టమే తన యిష్టంగా భావించుకొని మెలగసాగాడు, శంకరం అంతేకాక సరళ దేన్ని కోరితే అది తెచ్చివ్వడం, తను తెచ్చిన జీతమంతా సరళ కిచ్చి ఆమె ఎలా ఖర్చు పెట్టమంటే అలా ఖర్చుపెట్టడం, సరళను ఎల్లప్పుడూ సంతోషంగా ఉంచడానికి ప్రయత్నించడం శంకరం యొక్క స్వభావమైపోయింది అతను సరళను గాఢంగా ప్రేమించాడు ఆమె ఏమాత్రం కష్టపడినా తను ఓర్వలేడు తన హృదయాన్నామె కర్పించాడు ఆమెకోసం తనవాళ్లని తృణప్రాయంగా విసర్జించాడు శంకరంయొక్క ప్రేమ ఎంత హెచ్చు స్థాయికి వెళ్లిందంటే, ఆఖరికి సరళ చేత వంటా పనులూ మాన్పించి హొటలుమీద ఆధారపడడం లేకపోతే తల్లికీ, కూతురికీ తనే కాఫీ కాచిచ్చి వీలైనప్పుడు వంట కూడా వండేటంత వరకూ వెళ్లింది నాగమ్మ కూడా ఉద్యోగస్తురాలే కాబట్టి ఆవిడకి మొదటినుంచీ వంట అలవాటు లేదు, సరళే మునుపు వండేది

భర్తకి బాధ్యతగా చెయ్యవలసిన అవసరం లేకపోబట్టి సరళకి బద్ధకం, మధ్య మధ్య నీరసం లాంటి సుకుమార లక్షణాలు అలవడ్డాయి పత్రికలూ, పుస్తకాలూ కాలక్షేపానికి ఉండనే ఉన్నాయి

శంకరం తనమీద తనూ శ్రద్ధ తీసుకోవడం లేదు, భార్యకీ అత్తగారికీ ఎలాగా అతనిమీద శ్రద్ధలేదు అందువల్ల క్రమంగా అతను చిక్కిపోయి, రెండేళ్లలో ఎముకలగూడులాగా తయారయ్యాడు నాగమ్మ అతన్ని చాలా నిర్లక్ష్యంగా, ఒక నౌకరులా చూస్తుంది అతను సరిగ్గా తిన్నాడో లేదో కనుక్కునేవాళ్లెవరూ లేరు ఎంతసేపూ తమ సుఖం, తమ అవసరాలూ చూసుకోవడంతోటే సరళకీ, వాళ్లమ్మకీ కాలం గడిచిపోతోంది

ఇలా శంకరం నానా అవస్థ పడుతున్నాడని కృష్ణమూర్తిగారికి తెలిసింది ఆయన పైకేమీ అనలేదు ఆయన ఆంతర్యంలో ఏం వూహలున్నాయో తెలుసుకునే అవకాశ మెవ్వరికీ లేదు

శంకరం పనిచేసే కంపెనీలోనే గోవిందరావని ఒక వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను రెండు మూడు సార్లు శంకరంకోసం శంకరం ఇంటికి వచ్చి అతని

హోటలుభోజనం

అవస్థంతా చూశాడు శంకరం అంటే అతనికి చాలా అభిమానం ఉంది శంకరంయొక్క ప్రేమ వివాహపు కథంతా తెలుసుకున్నాడు ఒకనాడు శంకరంతో సాయంకాలం షికారుకెళ్తూ తన మనస్సులో ఉన్న భావాలన్నీ బయట పెట్టాడు.-

"ఏమోయ్! శంకరం నేను చాలా బోళా మనిషిని అందుకని నీ గురించి నా అభిప్రాయం ఎక్కువకాలం దాచుకోలేను నీ పద్ధతేమీ బాగులేదు లోకంలో అందరం పెళ్లయినవాళ్లమే ఎక్కడో నూటికి ఒకరు తప్ప ఇంచుమించు సామాన్యంగా అందరి భర్తలకీ భార్యలమీద అనురాగం

భార్య :- ఏమండి మీ అమ్మగారు నన్ను అవమానించారు.

భర్త -మా అమ్మ నిన్ను అవమానించడమా అది ఎలా సాధ్య మవుతుంది. ఆమె 150 మైళ్ల దూరంలో.

భార్య అది కాదండి ఉత్తరం ద్వారా

భర్త -(ఉత్తరం చదివి) ఎక్కడా లేదే, మామూలుగా వుంది.

భార్య :- అయ్యో వ్రాత. ఆ చివర పంక్తి చూడండి. అందులో చి॥ సౌ॥ కమల! యీ జాబు మా బాబు కివ్వడం మరవకు అనివుంది చాలదూ!

ఆర్ విశ్వనాథం (ఛత్రపురం)

ఉంటుంది కానీ ఆ అనురాగం చూపించడానికి ఒక పద్ధతి ఉంది వాళ్లకే లోటూ రాకుండా చూడడానికి ప్రయత్నించాలి అంత మాత్రాన అలుసిచ్చి నెత్తి కెక్కించుకోకూడదు భార్య చెయ్యవలసిన పని చేసి, ఆమె విధి నిర్వర్తించిన తరువాతే భర్త ప్రేమ కర్హురా లవుతుంది అంతేగాని ఆడది పనిపాటా లేకుండా తిని కూచొని, మగవాడిచేత వంటా వార్పూ చేయించడం సహించరాని తప్పిదం"

"మా ఆవిడకు వంట్లో నీరసమంటే"

"నాల్గు రోజులు పొయ్యిదగ్గిర కూచుంటే అదే పోతుంది చురుగ్గా పనిపాటలు చేసుకుంటూ కలకల్లాడుతూ గృహంలో తిరిగినదే గృహలక్ష్మి కాని ఎప్పుడూ ఈదురోమని పక్కమీద పడుకొని మొగుడిచేత చాకిరి చేయించుకునే స్త్రీ భర్త ప్రేమ కనర్హురాలు"

శంకరం ఆలోచించాడు గోవిందరావు చెప్పిన మాటలు విన్నాడు అతని మనస్సులో ఈ భావాలన్నీ అజ్ఞాతంగా ఉన్నాయి కాని సరళమీద ఉన్న ప్రేమకొద్దీ వాటిని అణచిపెట్టేశాడు నాగమ్మగారు తనని అవమానిస్తున్నప్పుడల్లా అవి పైకి రావడానికి ప్రయత్నించినా తండ్రికి దూరమవడంవల్లా, తనని బలపర్చేవా రెవరూ లేకపోవడంవల్లా, అవి పూర్తిగా పైకి రాలేదు గోవిందరావు తన పక్షం మాట్లాడుతూంటే శంకర్రావులో మగతనం కొద్ది కొద్దిగా విజృంభించసాగింది గోవిందరావు మాటలన్నీ బాగానే ఉన్నాయి. కాని వాటిని క్రియారూపంలో పెట్టడ మెలాగో శంకరానికి తెలియలేదు

"మీరు చెప్పింది నిజమే కాని " అని శంకరం నానుస్తూంటే—

"కాని, ఎలా దారిలోకి తీసుకురావడమా ? అని ఆలోచన కదూ ?"

"అవును చాలాకాలం నుంచి మా ఆవిడకు అలవాటైపోయింది"

"ఇప్పుడు వయస్సేమీ మించిపోలేదు నాల్గు రోజులు కొత్తలో అవస్థగా ఉంటుంది తరువాత మామూలుగా అందరితోపాటూ అలవాటయిపోతుంది" అని గోవిందరావు శంకరానికి తన నిజపరిస్థితి తెలియబర్చిన దగ్గర్నుంచీ శంకరం మనస్సులో ఈ విషయాలు మెల్లిగా మంటను రగుల్కొల్పసాగాయి

తను కన్నతండ్రికి చెప్పనైనా చెప్పకుండా సరళను వివాహం చేసుకున్నాడు పైగా ఎంతో వైభవంతో, కోలాహలంగా జరగవలసిన తన పెళ్లి, ఒక్క సరదా అయినా లేకుండ రహస్యంగా కోవెలలో జరిగింది నిర్మల పెళ్లి ఎంత దర్జాగా జరిగిందో వూహించుకుంటే, తనపెళ్లి ఎంత అవకతవకగా జరిగిందో తెలుస్తూంది తన తండ్రితో గట్టిగా తన మనస్సులోని విషయం చెప్పివుంటే ఆయన అంగీకరించునేమో ? ఆయన ఏనాడూ తాము కోరినవాటిని కాదనలేదు తనే చిన్నతనంచేత తొందరపడిపోయాడు అందుకు కారణం నాగమ్మ ! ఆమే ఈ ఏర్పాటు రహస్యంగా చేసింది ఆమె ఉద్దేశం తన తండ్రి ఈ సంబంధానికి అంగీకరించడని ఆమె చెప్పినట్లు చెయ్యడం వల్లే తన తండ్రితో అనవసర విభేదం వచ్చింది ఆమె వత్తాసు చూసుకుని తన భార్య తనను బాగా అలుసు చేస్తోంది వాళ్లిద్దరూ ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేస్తూ, శంకరం దుబారా ఖర్చు చేస్తున్నట్లు మాట్లాడతారు తన స్వేచ్ఛనీ, ఆరోగ్యాన్నీ, ఓర్పునీ, అన్నిటిని హరిస్తున్నారు. పైగా అనవసరంగా తను వాళ్లకి లొంగిపోయాడు. భర్తగా తానెంత ప్రేమతో సరళను చూస్తున్నాడో, భార్యగా ఆమె అట్టి ప్రేమనే తనయందు చూపాలి అదేమీలేదు సరిగదా తన నౌకరు అప్రయోజకుడి క్రింద చూస్తున్నారు వాళ్లిద్దరూ తను అనవసరంగా సరళ కెక్కడ కోపం

వస్తుందో నని జడుస్తున్నాడు అది వర్ని తెలివి తక్కువ!

శంకరం మనస్సులో ఈ ఆలోచనలు బాగా రూపొందిన తరువాత ఒకనాడు ప్రొద్దున్నే లేస్తూ సరళను కాఫీ పెట్టమన్నాడు సరళ చిరాకుగా అతనివేపు చూసి, అతన్నే పెట్టమంది

"నాకు ఓపిక లేదు నువ్వు పెట్టు" అన్నాడు శంకరం

"నా కంతకన్నా వోపికలేదు హోటలు నుంచి తెండి"

"అల్లా వీల్లేదు నువ్వు కాఫీ చెయ్యాలిసిందే"

"నేను చెయ్యను"

అంత ఖండితంగా సరళ జవాబు చెప్పడానికి తనిన్నాళ్ళూ సరళ కిచ్చిన అలుసే కారణమని గ్రహించి శంకరం హోటలుకి వెళ్లి తను మట్టుకు కాఫీ త్రాగి వచ్చాడు సరళా, నాగమ్మలు అతను తమకోసం కాఫీ తేవకపోవడం చూసి, కోపంతో మండిపడిపోయారు కొంచెంసేపయ్యాక సరళతో శంకరం అవ్వాళ్టినుంచీ సరళే వంట చెయ్యాలని చెప్పాడు సరళ తను చెయ్యనని చెబుదా మనుకొంది గాని, పొద్దున్న కాఫీ విషయంలో, శంకరం మామూలుగా లేడని గ్రహించి జవాబు చెప్పకుండా వూరుకుంది నాగమ్మగారు మాత్రం "దాని వంట్లో నీరసమని నీకు తెలుసు కదా రోజులాగే హోటలునుంచి కారియర్ తీసుకురా!" అంది

"అలా వీల్లేదు ఇవాళ్టినుంచీ అది వంట చెయ్యాలి!"

నాగమ్మగారు కోపంతో రెచ్చిపోయింది ఎందుకు వీల్లేదు! ఇదేం నీ యిల్లనుకున్నావా ? దాని పుట్టింట్లో అది ఉంది హాయిగా చేయించు కుంటుంది నువ్వెవ్వడివి అడగడానికి ?" అంది

శంకరం మారు మాట్లాడలేదు బట్టలు వేసుకొని బయటికి వెళ్లిపోయాడు తిన్నగా హోటలుకి వెళ్లాడు భోజనం చెయ్యడం ఆరంభించాడు ఎదురుగుండా అదే సమయానికి కాఫీ త్రాగడానికి వచ్చే నరసింహంగారు కన్పించారు

"ఏమోయ్! శంకరం మీ చెల్లెలు పురిటి కొచ్చింది ఆ అమ్మాయి నిన్ను చూడాలని ఒకటే అనుకుంటుందట, మా ఆవిడ చెప్పింది" అన్నారు నరసింహంగారు శంకరం మనోపథంలో చెల్లెలూ, తమ్ముడూ, తండ్రీ మెసిలారు

"అలాగే నాకూ దాన్ని చూడాలని ఉంది" అన్నాడు శంకరం

శంకరం ధోరణిలో చిన్న మార్పువచ్చిందని నరసింహంగారు కనిపెట్టారు ఆయన కెన్నాళ్ళ నుంచో తండ్రీ కొడుకుల్ని కలపాలని ఉంది "మీ నాన్నగారి వంట్లో ఈమధ్య అంత కులాసాగా లేదోయ్" అన్నారు

"అలాగా! ఏమిటి జబ్బు ?"

"ఆ ఏముంది, ఆయనకు మునుపటినుంచీ ఉన్న కడుపునొప్పే, ఇపుడు తరచుగా వస్తోంది నువ్వు ఆయనకి దూరమవడం, లోలోపల ఆయన ఎంతో బాధపడుతున్నారు" అని అతనివైపు చూశారు

"ఊ!" అన్నాడు శంకరం మెల్లిగా ఆలోచిస్తూ

"నువ్వైనా సర్దుకుని, ఆయనే మాటలకు లెక్కచెయ్యక ఆయన్ని తరుచూ క్షేమ సమాచారాలు విచారిస్తే బాగుంటుంది"

శంకరం ఏమీ జబాబు చెప్పకుండా కాస్సేపు ఆలోచించాడు నరసింహంగారి కాఫీ పూర్తయి లేచి వెళ్తూంటే, తను కూడా చెయ్యి కడుక్కొని ఆయన వెనక్కాల వెళ్లసాగాడు ఇద్దరూ హోటలు దాటి బయటికి వచ్చారు శంకరం, నరసింహంగారితో కొంచెం దూరం నడిచి, "మా నాన్న, నేను వెళ్తే రానిస్తాడా ?" అని అన్నాడు మెల్లిగా

"ఎందుకు రానియ్యడోయ్ అదెప్పటికైనా నీ యిల్లే ఏదో ఆయనకిష్టంలేని పని చేశావు అంతమాత్రాన రక్తసంబంధం ఎక్కడికి పోతుందీ ఒకవేళ ఏదైనా అంటా డనుకో, పెద్దవాడు ఆయన అన్నాడని నువ్వు సర్దుకుంటే సరి వెళ్లు! వెళ్లు! వెంటనే మీ యింటికి వెళ్లు!" అన్నారు నరసింహాంగారు

శంకరం, తండ్రి ఏమంటాడో అని ఒకవైపు భయంగా ఉన్నా, చిన్నప్పటినుంచీ తనను ఎంతో ప్రేమతో, ఆదరంతో చూసిన తండ్రి మొహం జ్ఞాపకం తెచ్చుకుంటూ ఇంటికి ఎదుర్దేరాడు

వాకిట్లో తండ్రి కూచొని రాసుకుంటున్నాడు శంకరం అడుగుల చప్పుడు విని తలెత్తారు కృష్ణమూర్తిగారు

తండ్రీ కొడుకుల కళ్ళు నాలుగూ కలుసుకున్నాయి

కృష్ణమూర్తిగారు తల దించేసి మళ్లీ రాసుకోసాగారు ఆయన మొహంలో చిన మందహాస రేఖ మెరవడం శంకరం కనిపెట్టాడు ఇంట్లోకి వెళ్లాడు

నిర్మల శంకరాన్ని చూసి సంతోషంతో "వచ్చావా అన్నయ్యా! నీకు కబురు పెడదామనుకుంటున్నాను వదినను కూడా తీసుకురాలేకపోయావా ? చాలా చిక్కిపోయావు" అంటూ మాట్లాడసాగింది రామం కూడా అన్నను పలకరించాడు ముగ్గురూ చాలాసేపు మాట్లాడుకున్నారు నిర్మల చాలసార్లు 'సరళను తీసుకురాలేదా ?' అని నొచ్చుకుంది

శంకరం "నాన్న ఏమైనా అంటాడేమోనని తీసుకురాలేదు" అన్నాడు నిర్మల ఒక్క క్షణం ఆలోచించింది తండ్రి దగ్గరికి వెళ్లింది

"నాన్నా! అన్నయ్యతో వదినను తీసుకు రమ్మని చెప్పనా ?" అని అడిగింది

కృష్ణమూర్తిగారు కూతురివైపు చూసి "సరే" అని తలూచారు

నిర్మల శంకరంతో తండ్రి సరళను తీసుకురావడానికి ఒప్పుకున్నాడని చెప్పింది అయినా శంకరం రెండు మూడు రోజు లాగి సరళను పిల్చుకు వస్తానన్నాడు శంకరానికి మనస్సులో సరళ వస్తుందో, రాదో అనుమానంగా ఉంది

శంకరం తండ్రియింట్లోనే ఉండిపోయాడు వారం రోజులుదాకా శంకరం కనుచాటయిన దగ్గర్నుంచి సరళకు మనస్సులో ఏదో భయం పట్టుకుంది దానికి తోడు నాగమ్మను ఇరుగు పొరుగు వారు "మీ అల్లుడు రాలేదా ?" అని అడుగుతూండడం, కొందరు శంకరం తండ్రి దగ్గర ఉన్నాడని చెప్పడం, సరళకు పిచ్చెక్కినట్లయింది ఆమెకు జరిగిన విషయాలన్నీ జ్ఞాపకానికి రాసాగాయి తనూ తనతల్లీ అతని కివ్వవలసిన గౌరవం ఇవ్వలేదనీ, అతని ప్రేమనూ, మంచితనాన్నీ ఆసరాగా చూసుకొని, అతన్ని చాలా బాధపెట్టేమనీ అనుకోసాగింది తనకోసం శంకరం ఎంత త్యాగం చేశాడో తల్చుకుని, తను అతన్ని అంత హీనంగా చూసినందుకు తనని తను తిట్టుకుంది రోజూ అతనికోసం ఎదురుచూడడం, అతను రాకపోవడం పాత సంగతులన్నీ జ్ఞాపకం వచ్చి సరళ ఏడుస్తూ కూచోడం పరిపాటయింది శంకరం ఇంక తన దగ్గరికి రాడేమో, తనను వదిలేస్తాడేమో ? అని భయపడసాగింది నాగమ్మ కూడా కూతరుదే తప్పయినట్లు, తానేమీ ఎరగనట్లూ మాట్లాడసాగింది అందరూ కలిసి తనమీద కసి తీర్చుకుంటున్నట్లుగా సరళ వూహించుకొని బాధపడసాగింది చివరికి ఒకసారి శంకరం కనిపిస్తే చాలు అతని కాళ్లమీద పడి ఏడుద్దా మనుకొంది తల్లి మీద కోపం వచ్చి అన్నం తినడం మానేసింది శంకరం యింటికి తనే వెళ్దామనుకుంది గాని, అక్కడ కృష్ణమూర్తిగారు తనని ఇంట్లోకి రానిస్తారో, రానివ్వరో అని భయపడి మానేసింది

వారం రోజుల తరువాత ఒకనాడు ప్రొద్దున్న సరళయింటికి రామం వచ్చాడు అతన్ని చూడగానే సరళకి కొండంత సంతోషంవచ్చింది 'రా! రామం మీ అన్నయ్య అక్కడే ఉన్నారా ?" అని అడిగింది

రామం తలూపుతూ "నిన్ను పిల్చుకు రమ్మన్నాడు" అన్నాడు

సరళకు గొప్ప ఆనందం కలిగింది శంకరం తనకోసం కబురు పెట్టాడు వెంటనే వెళ్లి అతన్ని కలుసుకోవాలి నాగమ్మ మాత్రం ఇందులోని కిటుకు అర్థం చేసుకుంది ఒక్క నిముషం ఆలోచించింది తన కూతురు సుఖమే తనకు కావాలి కాని, బొత్తిగా తనను లెక్కచేయకుండా, శంకరం రమ్మనడం, సరళ వెళ్లడానికి సిద్ధం కావడం ఆమెకు నచ్చలేదు కూతుర్ని వెళ్లొద్దని చెబుదామనుకుంది

"రిక్షా పిల్చుకురా! రామం" అని సరళ చెప్పడం వింది నాగమ్మ

రామం రిక్షా పిల్చుకు వచ్చాడు సరళ వెళ్లి కూర్చోబోతుంటే "అదేమిటి ? అత్తవారింటికి చీరా, సారె పెట్టి పంపించాలి కాస్త ఆగు! రేపు వెళ్దువుగాని" అంది నాగమ్మ

"అవన్నీ తరవాత పంపించవే అమ్మా!" అంటూ రిక్షాలో కూచొని రిక్షావాణ్ని 'పోనియ్యి' అంది సరళ. రిక్షా కదిలిపోయింది. ★